# ఏజెన్సీకి న్యాయం చేయండి!

## సీఎం చంద్రబాబుకు కోరిన ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్

- అడ్డతీగల నుండి ఏలేశ్వరం వరకూ గల అంతరజిల్లా నిర్మాణం చేపట్టాలి
- రాజవొమ్మంగి మండలం కిర్రాబు మడేరు వాగుపై ఆనకట్ట చేపట్టాలని విన్నపము
- రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేకజిల్లా ఏర్పాటు
- చిరుద్యోగులకుసంక్షేమ పధకాలు వర్తింపజేయాలి
- విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించండి





**రంపచోడవరం సెప్టెంబర్24(ఎల్లో సింగం ప్రతినిధి):**
సంక్షేమ పథకాలు అమలులో ఏజెన్సీకి ప్రత్యేక వెసలుబాటు కల్పించాలి. శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రికి విన్నవించిన%౫% ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ ఛైర్ పర్సన్... ఎం. శిరీషదేవి విజయ్ భాస్కర్..అంతర జిల్లా రహదారి క్వారీ లారీల వలన పూర్తిగా ఛిద్రం అయి పోయిందని దానిని శాశ్వత ప్రాతిపదికంగా ఉండేలా నిర్మాణ పనులు చేపట్టాలని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ ఛైర్ పర్సన్ ఎం. శిరీషదేవి విజయ్ భాస్కర్ కోరారు. ఈ మేరకు శాసనసభ సమావేశాల్లో ఉన్న ఆమె సీఎం చంద్రబాబు నాయుడుని విన్నవించారు. ఈ సందర్బంగా ఆమె విన్నవిస్తూ ప్రాముఖ్యంగా మా ఏజెన్సీ నుండి ఏలేశ్వరం వెళ్లాలంటే నరకయాతనగా మారిందాన్నారు. ఆయా రహదారి పూర్తిగా పాడ్కెపోయి చెరువులు మాదిరిగా పెద్ద పెద్ద గోతులుతో ప్రయాణం చేయటానికి అనువుగా లేదన్నారు. ఈ రహదారి నిర్మాణం మా అల్లూరి జిల్లా లోని కొయ్యురు, రాజవొమ్మంగి, అడ్డతీగల, వై.రామవరం, గంగవరం, తదితర మండలాల లోని వందలాది గ్రామాల ప్రజలకు, ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వందలాది గ్రామాలకి చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు. ఇదిలా ఉండగా ప్రతీ పనికి వ్యాపారం, వైద్యం, విద్య తదితర అవసరాలు కొరకు ఎక్కువగా ఏలేశ్వరం అవసరం అయి ఉందన్నారు. ఈ దారి సక్రమంగా లేక అనేకమంది రోగులు కూడా మార్గమధ్యలో చనిపోయినట్లు తెలిపారు. దానికి గాను తను ఎమ్మెల్యే గా ఎన్నికైన తరువాత రోడ్లు గుంతలు పూడ్చినప్పటికీ ప్రయోజనం లేదన్నారు. కేవలం ఏలేశ్వరం మండలం అడ్డతీగల మండలం గొంటువానిపాలెం గ్రామాల్లో గల క్వారీ లారీల వలనే ఎక్కువగా రోడ్డు పాడ్కె పోవటానికి కేవలం ఏలేశ్వరం మండలం అడ్డతీగల మండలం గొంటువానిపాలెం గ్రామాల్లో గల క్వారీ లారీల వలనే ఎక్కువగా రోడ్డు పాడ్కె పోవటానికి కారణమన్నారు. అలాగే రాజవొమ్మంగి మండలం కిర్రాబు మడేరు వాగుపై ఆనకట్ట చేపట్టాలని దాని ద్వారా వేలాది ఎకరాలు సాగు, త్రాగునీరు ఉంటుందన్నారు. రైతులకు రెండు పంటలు పండిరచుకోవటానికి ఉపయోగ పడుతుందని కోరారు. రంపచోడవరం జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు. రంపచోడవరం జిల్లా ఏర్పాటు చేస్తే మా నియోజకవర్గంలోని 11 మండలాలు, పోలవరం లోని మండలాలు కలిపి ప్రత్యేక జిల్లా చేయాలని కోరారు. గతంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు హామీ ఇచ్చిన విషయం గుర్తు చేశారు. చిరుద్యోగులు అయిన ఒప్పంద మరియు పొరుగుసేవల ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని కోరారు. వీరు ఇప్పటికే చాలీ చాలని జీతాలతో కాలం వెల్లబుచ్చుతున్నారని వీరిలో చాలా మంది ఇప్పటికే ఉద్యోగ విరమణ సమయానికి కూడా వచ్చారని వీరికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. భూములు ఎక్కువగా ఉన్నా కూడా ఏజెన్సీలో ఉపయోగం తక్కువే అన్నారు. భూములు ఎక్కువగా ఉన్నాయన్న కారణంతో సంక్షేమ పథకాలు వర్తింపుచేయటం లేదన్నారు. సంక్షేమ పథకాలు అమలులో గతంలో మా ఏజెన్సీకి కొద్ది మేరకు వెసలుబాటు కల్పించినట్లు తెలిపారు. అలాగే రాయితీలు అమలులో వెసలుబాటు కల్పించి న్యాయం చేయాలని కోరారు. రంపచోడవరం, అడ్డతీగల కేంద్రాల్లో విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. అడ్డతీగలలో సాంకేతిక విద్య మరియు మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. రంపచోడవరం డిగ్రీ కళాశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

# పార్వతీపురానికి మరో ఎక్స్‌ప్రెస్ రైలుకు గ్రీన్ సిగ్నల్

- ఉద్నా-బరంపురం మధ్య అమృత్ భారత్ రైలు మంజూరు
- హాల్ట్ లేకపోవడంతో అభ్యంతరం తెలిపిన ఎమ్మెల్యేలు బేబినాయన, విజయ్ చంద్ర
- ఢిల్లీ వెళ్లిన ఎమ్మెల్యే బోనెల - రైల్వే బోర్డు ఎదుట ప్రజల డిమాండ్
- గంటల వ్యవధిలో షెడ్యూల్ మార్పు - పార్వతీపురం, బొబ్బిలిలో హాల్టు
- సెప్టెంబర్ 27న రైలు ప్రారంభోత్సవం



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
ప్రజా సంక్షేమం ఈ ప్రాంత అభివృద్ధిలో ఎప్పుడూ శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మరోసారి నిరూపించారు. 2024 సెప్టెంబర్ లో ప్రారంభమైన ప్రతిష్టాత్మక రాయపూర్ - విశాఖపట్నం వందేభారత్ రైలుకు పార్వతీపురంలో హాల్టింగ్ కల్పించక పోవడంపై వెంటనే బెంగుళూరు వెళ్లి రైల్వే శాఖ సహాయ మంత్రి వి.సోమన్న ను కలిశారు. దీంతో పార్వతీపురంలో వందేభారత్ నిలుపుదల చేసేలా గంటల వ్యవధిలోనే రైల్వే శాఖ కొత్త షెడ్యూల్ జారీ చేసింది. బుధవారం కూడా అటువంటి ఘటనే చోటు చేసుకుంది. పేద, మధ్య తరగతి వర్గాలకు దూర ప్రాంత ప్రయాణ సౌకర్యం కల్పించేలా అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లకు కేంద్రప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఉద్నా(సూరత్) - బరంపురం అమృత్ భారత్ వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలును మంజూరు చేసింది. అయితే... రాయగడ తరువాత విజయనగరం లోనే ఈ రైలును నిలుపుదల చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించడంతో పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర తోపాటు బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంగా ఉన్న పార్వతీపురం, వాణిజ్య కేంద్రంగా ఉన్న బొబ్బిలిలో అమృత్ భారత్ వీక్లీ రైలుకు స్టాపేజీ కల్పించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల నిమిత్తం విజయవాడలో ఉన్న ఎమ్మెల్యే బోనెల.. హుటాహుటిన అక్కడి నుంచి ఢిల్లీ చేరుకున్నారు. రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్ ను కలిసి, 2 ప్రాంతాల ప్రజల ఆకాంక్ష డిమాండ్ ను తెలియజేశారు. 30 గంటల్లోనే దాదాపు 1700 కిలోమీటర్లు ప్రయాణించి, దేశానికి పశ్చిమ తీరాన ఉన్న సూరత్ ను తూర్పు తీరంలోని బరంపురం ను కలిపే ఈ రైలు స్టాపేజీ ప్రాధాన్యతను ఆయనకు వివరించారు. దీనిపై స్పందించిన రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్ బొబ్బిలి, పార్వతీపురం స్టాపేజీ కల్పించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో గంటల వ్యవధిలోనే కొత్త షెడ్యూల్ ను రైల్వే శాఖ విడుదల చేయడం గమనార్హం. పేద, మధ్య తరగతి వర్గాలకు దూర ప్రాంత ప్రయాణ సౌకర్యం కల్పించేలా అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లకు కేంద్రప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఉద్నా(సూరత్) - బరంపురం అమృత్ భారత్ వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలును మంజూరు చేసింది. అయితే... రాయగడ తరువాత విజయనగరం లోనే ఈ రైలును నిలుపుదల చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించడంతో పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర తోపాటు బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంగా ఉన్న పార్వతీపురం, వాణిజ్య కేంద్రంగా ఉన్న బొబ్బిలిలో అమృత్ భారత్ వీక్లీ రైలుకు స్టాపేజీ కల్పించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల నిమిత్తం విజయవాడలో ఉన్న ఎమ్మెల్యే బోనెల.. హుటాహుటిన అక్కడి నుంచి ఢిల్లీ చేరుకున్నారు. రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్ ను కలిసి, 2 ప్రాంతాల ప్రజల ఆకాంక్ష డిమాండ్ ను తెలియజేశారు. 30 గంటల్లోనే దాదాపు 1700 కిలోమీటర్లు ప్రయాణించి, దేశానికి పశ్చిమ తీరాన ఉన్న సూరత్ ను తూర్పు తీరంలోని బరంపురం ను కలిపే ఈ రైలు స్టాపేజీ ప్రాధాన్యతను ఆయనకు వివరించారు. దీనిపై స్పందించిన రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్ బొబ్బిలి, పార్వతీపురం స్టాపేజీ కల్పించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో గంటల వ్యవధిలోనే కొత్త షెడ్యూల్ ను రైల్వే శాఖ విడుదల చేయడం గమనార్హం.

**ఇకపై నేరుగా.. సూరత్ కు..**
రైల్వే శాఖ జారీ చేసిన కొత్త షెడ్యూల్ ప్రకారం.. 19021/19022 అమృత్ భారత్ వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు ఉద్నా నుంచి రాయపూర్, రాయగడ, పార్వతీపురం, బొబ్బిలి మీదుగా బరంపురం మధ్య రాకపోకలు సాగిస్తుంది. ప్రయాణ నిడివి 30.45 గంటలు కాగా.. మొత్తం 31 స్టేషన్లలో స్టాపేజీ కల్పించారు. దీనిపై ఉమ్మడి విజయనగరం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రాంతాలకు విజయనగరం, విశాఖపట్నం నుంచి కాకుండా.. ఇకపై నేరుగా బొబ్బిలి, పార్వతీపురం నుంచే ప్రయాణాలు సాగించవచ్చని చెబుతున్నారు. ఇరువురు ఎమ్మెల్యేలు బేబినాయన కి, బోనెల విజయ్ చంద్ర కు అభినందనలు తెలియజేశారు.

**మరిన్ని కొత్త రైళ్లు ప్రారంభించాలి..**
రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్ ను కలిసిన సందర్భంగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర వివిధ ప్రతిపాదనలు ఆయన ముందుంచారు. పార్వతీపురం నుంచే హైదరాబాద్, తిరుపతికి రోజువారీ ప్రయాణించేలా రైళ్లు, రాయగడ - విశాఖపట్నం డెయిలీ ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్ మంజూరు చేయాలని మరో వినతిపత్రం అందజేశారు. అలాగే... పార్వతీపురం రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని.. బెలగాం గేటు వద్ద రైల్వే బ్రిడ్జి నిర్మించాలని, పార్వతీపురం టౌన్, పార్వతీపురం(బెలగాం) రైల్వే స్టేషన్లను యథావిధంగా కొనసాగించాలని తదితర డిమాండ్లను వినిపించారు. దీనిపై రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే అనుమతులు లభిస్తాయని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పార్వతీపురం నియోజకవర్గ ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అడిగిన వెంటనే స్టాపేజీ అనుమతులు మంజూరు చేసిన రైల్వే ఉన్నతాధికారులు, రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రికి వినతి

## పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



సీతంపేట సెప్టెంబర్24(ఎల్లోసింగం)
అసెంబ్లీ సమావేశాలు భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆయనఛాంబర్ లో పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కలిసి పాలకొండ నియోజకవర్గం సమస్యలు విన్నవించి సమస్యల పరిష్కారం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సమస్యలను వివరించారు.పాలకొండ పట్టణం నందు గల ప్రధాన రహదారి కళింగపట్నం – పార్వతీపురం రోడ్డు ను భవిష్యత్ అవసరాల దృష్ట్యా వెడల్పు చేయుటకు, అభివృద్ధి పరుచుటకు రహదారులు మరియు భవనములు శాఖ ద్వారా రూ. 16.50 కోట్ల రూపాయలతో మంజూరు చేయాలని మరియు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థల పరిధిలో స్థానిక గిరిజనులకు మాత్రమే అర్హతగా నిర్ణయిస్తూ 2000 సంవత్సరం లో జారీ చేయబడిన జీ.ఓ. నెం.3 ను పురుద్ధరిస్తూ, గిరిజనులకు న్యాయం చేయవలసినదిగా కోరుయున్నారు.అలాగేగిరిజన ప్రాంతాలలో గల గిరిజన రైతుల వ్యవసాయం మరియు వారి జీవనోపాధి అయిన ఉద్యానవన పంటల సాగు సుగమం మరియు సులభతరం చేసేందుకు అవసరమైన యాంత్రిక పరికరాలు మంజూరు చేసి పంపిణీ చేయుటకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, సీతంపేట పథక అధికారికి అనుమతి మంజూరు చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.పాలకొండ మండలం జంపరకోట గ్రామ పంచాయతీ పరిధిలో గల జంపరకోట జలాశయం నిర్మాణం అసంపూర్తి గా ఉన్నదని, సదరు పనులు పూర్తి చేయుటకు రూ. 30.00 కోట్ల రూపాయలు మంజూరు చేసి జలాశయం నిర్మాణం పూర్తి చేయుటకు తగు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా కోరారు.పాలకొండ నగర పంచాయతీ నకు డంపింగ్ యార్డు సమస్య తీవ్రంగా ఉన్నదని, స్థల సమస్య తీర్చి, డంపింగ్‌యార్డు మంజూరు కుతగుఉత్తర్వులు మంజూరు చేయవలసినదిగా కోరారు. ముఖ్యమంత్రి సానుకూలం గాస్పందించితక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చి అవసరమైననిధులు మంజూరు చేస్తానని తెలిపారు.

# 10 గంటల పని విధానం రద్దుచేయాలి!

## ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలి!! - ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.బాలసుబ్రమణ్యం డిమాండ్




తిరుపతి సెప్టెంబర్ 24 (ఎల్లో సింగం)
రాష్ట్రంలో ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ, 10 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ నేడు సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ధర్నా ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం ఎనిమిది గంటల పని విధానాన్ని చట్ట సవరణ చేసి రోజుకు 10 గంటల నుండి 13 గంటల వరకు కార్మికులు పనిచేయాలని కేంద్రం చేసిన నిర్ణయాన్ని రాష్ట్రంలో కూ టమి ప్రభుత్వం అమలకు ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో చట్టం చేయడాన్ని సిఐటియు ఖండిస్తుందన్నారు. ఎన్నో త్యాగాల ఫలితంగా ఎనిమిది గంటల పని విధానాన్ని కార్మిక వర్గం సాధించుకున్నదని గుర్తు చేశారు. కార్మిక వర్గానికి ద్రోహం చేసే పద్ధతిలో రాష్ట్రంలో కూటమిప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. పని గంటల పెంపు విధానం టీటీడీ, స్విమ్స్,రుయా లో అమలు చేసే ప్రమాదం ఉందని, ఈ ప్రమాదాన్ని కార్మిక వర్గం గుర్తించాలని, కార్మిక వర్గం ఎదురు తిరగాలని ప్రకటనలో పేర్కొన్నారు. 8 గంటల పని విధానాన్ని కాపాడుకోవడానికి కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సిఐటియు నగర అధ్యక్షులు టి సుబ్రమణ్యం, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్ మాధవ్ కృష్ణ మాట్లాడుతూ సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్ మాధవ్ కృష్ణ మాట్లాడుతూ రాత్రి వేళలో మహిళలు కార్మికులచే డ్యూటీలు చేయించుకోవచ్చునని చేసిన చట్ట సవరణ మహిళా కార్మికులను అవమానపరచడమేనని, మహిళల హక్కులను హరించి వేయడమేనని పేర్కొన్నారు. టీటీడీలో పని గంటలు పెంచితే ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు ఎస్. జయచంద్ర, పి.మునిరాజా,పి బుజ్జి, పి. చిన్న, ఎం నరేంద్ర, జి వాసు, దాసు, శ్రీరాములు, మురళి, టీటీడీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ యూనియన్ నాయకులు డి పార్థసారధి రెడ్డి, వి ప్రభాకర్, డి కృష్ణమూర్తి, జి బాబు, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి కౌలు రైతు కార్డుల జారీ చెయ్యాలని కోరిన

## ఏలూరు జిల్లా వై.ఎస్.అర్.సీ.పి.నాయకుడు ఏసుబాబు

ఏలూరు జిల్లా ముదినేపల్లి:::ఎల్లో సింగం న్యూస్
1. కౌలు రైతు కార్డులు వి.ఆర్.ఓ లాగిన్ లో కానీ, ఏం.అర్.ఓ. లాగిన్ లో కానీ ఆన్లైన్లో సైట్ పనిచేయటంలేదంటున్నారని కౌలు రైతులు వాపోతున్నారని, ఇంకా కొత్తవిగాని, రెన్యూయల్ చేయాల్సినవిగాని, చాలా వున్నాయని,రాష్ట్రావ్యాప్తంగా కౌలు రైతులు ఆవేదన తో వున్నారని,అసెంబ్లీలో మాత్రం వ్యవసాయ శాఖ మీద జరిగిన చర్చలో,రెండో విడతలో అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన కవులు దారులకు ఒకేసారి 10,000 రూపాయలు వేస్తామంటూ, బడ్జెట్ లో నిధులు కేటాయించడం జరిగింది అని చెప్పట చేత కౌలు కార్డులు రాక కొంత మంది భాదని వ్యక్తపరుస్తున్నారని,కౌలు రైతుగా అర్హత పొందాలంటే సైట్ ఓపెన్ చేస్తే గాని మిగిలిన కవులు రైతులందరూ సి. సి. ఆర్.సి. కార్డ్స్. తీసుకునే అవకాశం ఉంటుందని,అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు ఈ క్రాప్ కూడా లాస్ట్ డేట్ ఈనెలాఖరు వరకే అంటూ చెపుతున్నందున ఏమి పాలుపోక,చాలా మంది రైతులు కౌలు దారులకు కార్డులు తీసుకొనేందుకు,తగిన పత్రాలు ఇవ్వకుండా దాటావేస్తున్నారని, కొంతమంది రైతులు మాత్రమే మానవత్వంతో కౌలు రైతులకు పత్రాలు ఇచ్చినా,ఆ కొద్దిమంది కౌలు రైతులకి కూడా సైట్ పనిచేయక పోవడం వల్ల అర్హత పొందలేకపోతున్నారని, అన్నదాత సుఖీభవకు అర్హత పొందే రైతులు చాలామంది ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలు మాత్రమే కౌలు చేస్తున్నారని,కౌలు రైతుల ఇబ్బందులుని కలెక్టర్ దృష్టికి వెళ్లే విధంగా, ప్రభుత్వ అధికారుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళాలిసిన అవసరం ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకు



వెళ్లే విధంగా ప్రభుత్వానికి, ప్రజలకి, నాయకులకి, అధికారులకి, అనుసంధానంగా విశేష సేవలందిస్తూ,ప్రజా పక్షం వహిస్తూ, కౌలు రైతులకు న్యాయం జరిగేలా వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఏససుబాబు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా కోరారు

# నిరంతరం భక్తుల్లోనే..

- భక్తులతో మమేకమవుతూ ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకుంటూ..
- సమస్య ఏదైనా ఉంటే అక్కడికక్కడే సరిదిద్దుతూ..
- భక్తుల మన్ననలు పొందుతున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశ
- దసరా మహొత్సవాలకు చేసిన ఏర్పాట్లు బాగున్నాయా.. మీకు ఏమైనా ఇబ్బంది ఉందా..
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ..



ఇంద్రకీలాద్రి, ఎల్లో సింగం
అప్పుడు ఇప్పుడు అని కాదు. ఆ ప్రాంతం ఈ ప్రాంతం అని కాదు.. ప్రతిచోటకు చురుగ్గా కదులుతూ క్యూ లైన్ లలో సైతం భక్తులతో కలసి అడుగులు వేస్తూ ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. సమస్యలు ఏవైనా అక్కడికి అక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతిఒక్కరికి సంతృప్తికరంగా అమ్మను దర్శించుకునేలా దిశా నిర్దేశం చేస్తున్నారు. 11 రోజులపాటు కొనసాగే శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అక్కడికక్కడే%ౌ%అప్పటికప్పుడే%ౌ% శాశ్వత పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యలను భక్తులు ప్రశంసిస్తున్నారు. ప్రధానంగా దర్శనం కోసం భక్తులు వేచి చూచే సమయం తగ్గించడం%ౌ% దర్శనానంతరం%ౌ% లడ్డు ప్రసాదాల.. విక్రయ కేంద్రాల వద్ద రద్దీని నివారించడం%ౌ% అన్న ప్రసాదం నిర్వహించే కేంద్రాలలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో భక్తులు అన్న ప్రసాదం స్వీకరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. 36 సెక్టార్లలో వందల మంది సిబ్బంది మధ్య సమన్వయం సాధించి మహొత్కృష్టమైన రాష్ట్ర పండుగను అమ్మవారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరూ ఏడాది పొడవునా గుర్తుంచుకునేలా నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యలను ప్రతి భక్తుడు అభినందించడం విశేషం.

# ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా

## అధికారులు నిరంతరం పర్యవేక్షన

ఇంద్రకీలాద్రి, ఎల్లో సింగం
రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివస్తున్నారు. వచ్చిన ప్రతి ఒక్కరికి అమ్మ దర్శనం ఆధ్యాత్మిక వాతావరణంలో సంతృప్తికరంగా జరిగేలా చేసిన ఏర్పాట్లు విజయమంతమవుతున్నాయి. అమృతతుల్యమైన అన్నప్రసాదాన్ని అందించడంలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అన్న ప్రసాదం తయారీ, అందజేయడంపై తనిఖీలు నిర్వహిస్తున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారు.



# నారా లోకేశ్వరి,నారా భువనేశ్వరికి ఘనంగా స్వాగతం పలికిన టీడీపీ నేతలు











తిరుపతి సెప్టెంబర్ 24 (ఎల్లో సింగం)

తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సందర్భంగా కుటుంబసమేతంగా శ్రీవారికిపట్టువస్త్రాలుఅందజేయడానికి విచ్చేస్తున్నటు వంటి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ మరియు శ్రీమతి నారా భువనేశ్వరమ్మ తిరుపతి తాజ్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ నందు విద్య శాఖ మరియు ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ స్వాగతం పలికినAPG & BCచైర్మన్,నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి, తిరుపతి మాజీ MLA మన్నూరు సుగుణమ్మ .చంద్రగిరిఎమ్మెల్యే పులివర్తి నాని ,పులివర్తి సుధా రెడ్డి మరియు పులివర్తి వినీల్. తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్

# శ్రీమూలస్థాన ఎల్లమ్మకు దాతలు వెండి గజవాహనం బహూకరణ

**- అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు**

**- ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి. ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపు.**

**- దాతలను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు, ఆలయ కమిటీ, అధికారులు.**





చంద్రగిరి (ఎల్లో సింగం)

తిరుపతి జిల్లా చంద్రగిరి పట్టణంలో వెలసిన గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శాశ్వత గజవాహన ఉభయ దాతలు కీ.శే జి. ఆర్ రాజగోపాల్, జి. ఆర్ కుప్పమ్మ ల జ్ఞాపకార్థం. వారి కుటుంబ సభ్యులు జి. ఆర్ విజయ రాఘవులు, బేబీ రాణి, జి. ఆర్ చక్రపాణి, సత్యనారాయణన్-హేమావతిలు వెండి గజవాహనాన్ని ఆలయ కమిటీ,అధికారులకు . ఎమ్మెల్యే పులివర్తి నాని, పులివర్తి సుధా రెడ్డి ల ఆధ్వర్యంలో అందజేశారు. బుధవారం విజయదశమి సందర్భంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.

ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, సతీమణి పులివర్తి సుధా రెడ్డి పాల్గొన్నారు. టవర్ క్లాక్ వద్ద ఉన్న వినాయక స్వామి దేవాలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ఈఓ మమత కూటమి నాయకులు, భక్తులు, ఘన స్వాగతం పలికారు.. శ్రీ వినాయక స్వామి దేవాలయం వద్ద వెండి గజవాహనానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వెండి గజవాహనాన్ని మంగళ వాయిద్యాలు, ఓం శక్తి నామ స్మరణల నడుమ ఊరేగింపుగా అమ్మవారి దేవాలయం వద్దకు తీసుకెళ్లారు. ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఈవో మమత ఎమ్మెల్యే దంపతులకు కండువాలతో సత్కరించి, అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. అనంతరం వెండి గజవాహన దాతలను ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు శాలువలతో సత్కరించి అభినందనలు తెలిపి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలన్నారు., అమ్మవారి దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం సాయంత్రం మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారు శేష వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి మృక్కులు తీర్చుకున్నారు. ఈ గ్రామోత్సవంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# దేవి నవరాత్రులు సందర్భంగా తాతయ్య గుంట గంగమ్మ తల్లి కి

## ఆలయ చైర్మన్ ఆర్. సి. మునికృష్ణ దంపతులు వెండి అభిషేకం చెంబులు బహూకరణ





తిరుపతి సెప్టెంబర్ 24 (ఎల్లో సింగం)

బుధవారం తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ తల్లి కి దేవి నవరాత్రులు సందర్భంగా తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, మరియు మాజీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్ ఆర్. సి. మునికృష్ణ దంపతులు అమ్మవారికి వెండి అభిషేకం చెంబులు (1kg 250)ఆలయ ఈ. ఓ. జయకుమార్, ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి పాలక మండలి సభ్యులు సమక్షంలో సమర్పించడం జరిగింది. వారు మాట్లాడుతూ తాతయ్య గుంట గంగమ్మ తల్లి మా కుటుంబానికి సత్యమైన తల్లి మాకు ఏ సమస్య వచ్చిన అమ్మ వారినే మొక్కుతాం. మా కోర్కెలు నెరవేర్చుతుందని అదే విధంగా ఆలయ అభివృద్ధి కోసం తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాస్ ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, మరియు పాలక మండలి సభ్యులు లతో కలిసి ఆలయ అభివృద్ధి కి నేను కూడ నా వంతు కృషి చేస్తాను అని చెప్పారు ఆలయ అభివృద్ధి కి నేను కూడ నా వంతు కృషి చేస్తాను అని చెప్పారు అదేవిధంగా దేవి నవరాత్రులు పురస్కరించుకొని అమ్మ వారి ఆశీస్సులు అందరికి ఉండాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమం లో పాలక మండలి సభ్యులు అధికారులు, అనధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లలో ప్రతిరోజు మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




విజయవాడ, (ఎల్లో సింగం)

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు లిస్వచ్ఛోత్సవ- స్వచ్ఛత హి సేవలోలి భాగంగా బుధవారం ఉదయం వి ఎం సి పరిధిలోగల బుధవారం ఉదయంకమ్యూనిటీ మరియు పబ్లిక్ టాయిలెట్లను పరిశుభ్రపరుస్తూ ప్రజలు కూడా ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లల్లో ప్రతిరోజు మొరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం వాటిల్లుపరిశుభ్రపరుస్తూ ప్రజలు కూడా ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లల్లో ప్రతిరోజు మొరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బాత్ రూమ్ కి వెళ్లి వచ్చిన ప్రతిసారి సబ్బుతో శుభ్రంగా చేతులు కడుక్కోవాలి అని, తద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందని ప్రజారోగ్యం సిబ్బంది, ప్రజలకు అవగాహన కల్పించారు.

# భారత ఉపరాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు పలికిన రాష్ట్ర గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్

గన్నవరం: సెప్టెంబరు 24,
ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని శ్రీ కనకదుర్గమ్మ దర్శనం, విజయవాడ ఉత్సవ్ 2025 కార్యక్రమం ముగించుకుని తిరుపతికి తిరుగు ప్రయాణమైన భారత ఉపరాష్ట్రపతి దంపతులు సీపీ రాధాకృష్ణన్ ఆర్ సుమతి లకు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎస్ అబ్దుల్ నజీర్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. బుధవారం సాయంత్రం 06:50 గంటలకు భారత ఉపరాష్ట్రపతి ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి తిరుపతికి భారత ఉపరాష్ట్రపతి ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి తిరుపతికి తిరుగు ప్రయాణమయ్యారు.కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ రావత్, రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జీవీజీ అశోక్ కుమార్, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, రాజ్యసభ సభ్యులు సాన సతీష్, గుడివాడ, పామర్రు, పెడన శాసనసభ్యులు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ల రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, జీ లక్ష్మీశ, జిల్లా ఎస్పీ వీ విద్యాసాగర్ నాయుడు భారత ఉపరాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు పలికారు.



# హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి వీడియో కాన్ఫరెన్స్
- ఎస్సీడీపీతో 292 మంది నేతన్నలకు లబ్ధి
- నేటి ట్రెండ్ కు అనుగుణంగా చేనేత దుస్తుల తయారీ
- నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో చేనేతలకు శిక్షణ
- పట్టు సాగు పెంచేలా రైతులకు అవగాహన : మంత్రి సవిత





అమరావతి (ఎల్లో సింగం)

అమరావతి : హిందూపూరంలో చేనేతలకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణిచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటుపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు, నేతన్నలకు శిక్షణ అందించే విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ.1.44 కోట్లు, లబ్ధిదారులు రూ.7.12 లక్షలు వాటాగా ఇవ్వనున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు వారికి నేటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనుమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై నేతన్నలకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు.

లిపట్టు సాగు పెంచేలా చర్యలు

సిల్క్ శారీలో పట్టు ఎంతో కీలకమని మంత్రి సవిత తెలిపారు. సిల్క్ శారీ తయారీలో అవసరమైన పట్టు రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదని, దీంతో బెంగుళూరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టు సాగు పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇతర ఏ పంటల్లో లేనంత రాబడి పట్టు సాగులో వస్తోందని, దీనిపై రైతుల్లో అవగాహన కల్పించనున్నామని తెలిపారు. పట్టు ఉత్పత్తి పెంచి, తద్వారా సిల్క్ చీరల తయారీలో ఏపీ బ్రాండ్ పెంచేలా నిర్ణయించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సెరీ కల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ వినతులు పై సానుకూలంగా వ్యవహరించాలి

- మండల స్థాయి అధికారులు ఈ-ఆఫీస్ ద్వారానే ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలి
- జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర రెడ్డి

విజయనగరం,(ఎల్లో సింగం)

ప్రజల నుండి అందిన రెవిన్యూ వినతులకు సానుకూలంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. వినతుల పై ప్రజల సంతృప్తి పెరగాలని అన్నారు. ఒక దరఖాస్తును తిరస్కరిస్తే అందుకు గలా కారణాలను అర్జీదారుకు వివరించాలని తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఓటర్ల జాబితా సవరణ, రీ సర్వే, పిజిఆర్ఎస్, హౌస్ సైట్స్ , మ్యుటేషన్లు, ఆర్ ఓ ఆర్ తదితర అంశాల పై మండల వారీగా సమీక్షించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2002 ఓటర్ల జాబితా తో 2025 ఓటర్ల జాబితాను మాప్ చేయాలని తెలిపారు. ఓటర్ల సవరణ కోసం అందిన ఫారం 6,7,8 లను నిర్దేశిత గడువు లోగా డిస్పోజ్ చేయాలని సూచించారు.మండల స్థాయి అధికారులు ఈ-ఆఫీస్ ద్వారా వారి కరెస్పాండెన్స్ చేయాలని, దీనివలన రికార్డ్ భద్రతగా ఉంటుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2002 ఓటర్ల జాబితా తో 2025 ఓటర్ల జాబితాను మాప్ చేయాలని తెలిపారు. ఓటర్ల సవరణ కోసం అందిన ఫారం 6,7,8 లను నిర్దేశిత గడువు లోగా డిస్పోజ్ చేయాలని సూచించారు.మండల స్థాయి అధికారులు ఈ-ఆఫీస్ ద్వారా వారి కరెస్పాండెన్స్ చేయాలని, దీనివలన రికార్డ్ భద్రతగా ఉంటుందని తెలిపారు. ఈ ఆఫీస్ పై వర్కుషాప్ నిర్వహించి, త్వరలో అధికారు లందరికీ అందరికీ అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈసమా వేశం లో జేసీ సేదు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఆర్.డి.ఓ లు, డిప్యూటీ కలెక్టర్లు, సర్వే ఏ.డి , తహసీల్దార్లు, సర్వే యర్లు, డి.టి లు పాల్గొన్నారు.





# నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో లో తాటిపూడి నీటి మళ్లింపు పై రైతుల అభ్యంతరాలను ప్రస్తావించిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు

విజయనగరం (ఎల్లో సింగం)



విజయనగరం లో తాటిపూడి రిజర్వాయర్ అత్యంత కీలకమైన సాగునీటి మరియు తాగునీటి వనరు. దీని ద్వారా సుమారు 15,200 ఎకరాల సాగుభూములకు నీరు అందుతుండగా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విజయనగరం పట్టణం, శ్రుంగవరపుకోట నియోజకవర్గం, గంట్యాడ ప్రాంత ప్రజలకు తాగునీరు సరఫరా అవుతుంది అని అన్నారు. 2023 లో ఇచ్చిన G.O.Ms.No.14 లో తాటిపూడి రిజర్వాయర్ నుంచి జిందాల్ కు నీటిని కేటాయిస్తామని, అలాగే 2023 లో ఇచ్చిన G.O.Ms.No.106 లో పరిశ్రమల వద్ద డోర్‌స్టెప్ వరకు నీరు సరఫరా చేస్తామని,2025 మార్చిలో జరిగిన రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావాల అంచనా కమిటీ సమావేశంలో కూడా తాటిపూడి నీటినే పరిశ్రమల అవసరాలకు వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారు అని తెలిపారు.ఈ పరిణామాల వలన స్థానిక రైతులు,ప్రజలు సాగునీరు, తాగునీరు కోల్పోయే ప్రమాదం ఉంది. ఇది నేరుగా ప్రజల సాగునీటి మరియు తాగునీటి హక్కులపై ప్రభావం చూపుతుంది,కనుక తాటిపూడి నీరు ,సాగునీరు మరియు తాగునీటి కొరకు మాత్రమే వినియోగించేలా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలి అని కోరారు.

# సాంప్రదాయాలకు, ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల,**
**- మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న**
**- పాత పాల్వంచలో ఘనంగా బతుకమ్మ వేడుకలు-పాల్గొన్నరు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్.రంగురంగుల పూలతో అలంకరించి,మహిళలు ఉత్సాహంగా ఆడుతూ, సాంప్రదాయాలకు ఔన్నత్యానికి ప్రతీకలు బతుకమ్మ వేడుకలు అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నలి అన్నారు.లిరాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రెడ్డిక్యాంపు కార్యాలయం ఆధ్వర్యంలో పాత పాల్వంచలో మంగళవారం రాత్రి జరిగిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నలి అన్నారు.లిరాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రెడ్డిక్యాంపు కార్యాలయం ఆధ్వర్యంలో పాత పాల్వంచలో మంగళవారం రాత్రి జరిగిన బతుకమ్మ వేడుకల్లో కొత్వాల,దేవి ప్రసన్న లతో పాటు కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల,దేవి ప్రసన్నలు మాట్లాడుతూ ఆడబిడ్డలకు ఆత్మగౌరవం పెంచే పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ సందర్భంగా కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు ఆడి పాడారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు తోట దేవి ప్రసన్న,ఆళ్ళ మురళి,ఎర్రంశెట్టి ముత్తయ్య,బద్ది కిషోర్,పైడిపల్లి మహేష్,వై వెంకటేశ్వర్లు, చింతా నాగరాజు, కందుకూరి రాము,దారా చిరంజీవి, కాపర్తి వెంకటాచారి,సందు ప్రభాకర్, చాంద్ పాషా, సాంబయ్య, డిష్ నాగేశ్వరరావు,వజ్జల రాము, సాగర్,లక్ష్మణ్,హైమావతి అరుణారెడ్డి,భవాని,నిమ్మల నాగమణి, సోములపల్లి శ్రీదేవి,కొండపల్లి తిరుపతమ్మ, రెడ్డిమల్ల మణికంఠ, ఒసోములపల్లి శ్రీదేవి,కొండపల్లి తిరుపతమ్మ, రెడ్డిమల్ల మణికంఠ, మసనం శరత్,రత్నంవంగా రమేష్ ,కిరణ్, మల్లేష్ ,కరుకుల సతీష్,పాశం నాసరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆధ్వర్యంలో రుద్రంపూర్ గ్రామము నందు ఉచిత మెడికల్ క్యాంప్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

సింగరేణి మెడికల్.హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా రుద్రంపూర్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు తేదీ.24.09.2025 న ఉదయం 9.00 గంటలకు నుండి సాయంత్రం 4.00 గంటల వరకు రుద్రంపూర్ పంచాయతీ కార్యాలయం నందు చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి మరియు ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన సదస్సు ను కల్పించి మరియు వివిద ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ యొక్క ఉచిత మెడికల్ క్యాంప్ లో సింగరేణి మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి. లలిత, స్టాఫ్ నర్స్ లలితా లక్ష్మి మరియు వారి బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరుయిన 80 మందికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి మరియు ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో మరియు పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందిచారు. ఈ కార్యక్రమానికి వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి.ఖలీల్ అహ్మద్, ఫిట్ సెక్రటరీ ఏఐటియూసి యూనియన్ ఎం.ఆర్.కే.ప్రసాద్, ఫిట్ సెక్రటరీపాల్గొన్నారు ఐఎన్టియూసి యూనియన్ గోపు కుమార్, రుద్రంపూర్ గ్రామ సెక్రెటరీ బి.నరేందర్ మరియు గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు

## సూళ్లూరుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి,గా టి సుకుమార్



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం

సూళ్లూరుపేట నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా టి సుకుమార్ బాధ్యతలు చేపట్టారు. ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం నుండి మండల పరిషత్ ఉప అభివృద్ధి అధికారి నుండి పదోన్నతి పై మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సూళ్లూరుపేట మండలం నందు బాధ్యతలు తీసుకోవడం జరిగినది. పంచాయతీ కార్యదర్శులు వారిని గౌరవంగా ఆహ్వానించి సత్కరించడం జరిగినది

# సేవా కార్యక్రమాలతో ఎంతో సంతృప్తి

## కుమారుని పుట్టిన రోజు సందర్భంగా సామాజిక సేవలో డాక్టర్ జగన్ మోహన్

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

ప్రతీ ఒక్కరూ తమ అవకాశం మేరకు సామాజిక సేవ చేయాలని జిల్లా ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు కోరారు. తన కుమారుని పుట్టినరోజు సందర్భంగా బాలల సత్వర చికిత్సా కేంద్రం, పోషకాహార పునరావాస కేంద్రాల్లో బుధవారం సాయంత్రం ఆయన సేవా కార్యక్రమం చేపట్టారు. ఎన్.ఆర్.సి లో స్టీల్ కంచాలు, స్పూన్స్, పిల్లల ఆట వస్తువులు అక్కడ నిర్వాహక వైద్య సిబ్బందికి అందజేసి పిల్లలకు పండ్లు అందజేశారు. డిఇఐసిలో కొన్ని నెలల పాటు మినరల్ వాటర్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా. జగన్మోహన్ మాట్లాడుతూ ప్రతీ ఏటా పలు ప్రత్యేక సందర్భాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మనం అందించే ఏ చిన్న సాయమైనా ఎంతో కొంత ఉపయోగపడుతుందని, ప్రతీ ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని తద్వారా ఎంతో మానసిక సంతృప్తి కలుగుతుందని పేర్కొన్నారు.అనంతరం అక్కడ పిల్లల ఆరోగ్య వివరాలపై తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఇఐసి పిల్లల వైద్యులు డాక్టర్ ఎల్. భరత్ చంద్ర, న్యూట్రిషన్ కౌన్సిలర్ జ్యోతి, డెమో సన్యాసిరావు, సిబ్బంది పాల్గొన్నారు.





## అన్నపూర్ణా దేవి అవతారంలో దాడితల్లి అమ్మవారికి పూజలు....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-




బొబ్బిలి పట్టణంలో ఉన్న బైపాస్ రోడ్డు లో వెలసిన శ్రీ దాడితల్లిఅమ్మవారి ఆల యంలో బుధవారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ అన్నపూర్ణా దేవి అవతారంలో దాడితల్లి అమ్మవారికి విశేష పూజలునిర్వహించారు. ఆల యఅర్చకులు పిండిప్రోలు మణికుమార్‌శర్మ ఆధ్వర్యంలో 108 రకాల ప్రసాదాలు, స్వీట్లు సమర్పించి ప్రత్యేక నైవేద్యం సమర్పించారు. బొబ్బిలి పట్టణ,గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి అమ్మవారి దర్శనంతో పాటు ప్రసాదాలు సమర్పించారు.భక్తులకు అర్చకులు పసుపు, కుంకుమలను తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# 1258 మంది సింగరేణి బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ

## కొత్తగూడెం హెడ్ ఆఫీస్.సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఉత్తర్వుల విడుదల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

సింగరేణి భవన్, సెప్టెంబరు 24, 2025
సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా చేరి భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ లో పనిచేస్తూ 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ అసిస్టెంట్ కేటగిరి - 1 గా క్రమబద్ధీకరించేందుకు వీలుగా సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేసింది.
2024 డిసెంబర్ 31 మరియు అంతకు ముందు తమ సంవత్సరకాలం సర్వీసు చేసిన వారిని భూగర్భ గనుల్లో అయితే 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనుల్లో లేదా సర్ఫేస్ లో అయితే 240 మస్టర్లు పూర్తి చేసి ఉన్న బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమబద్ధీకరించడానికియాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ క్రమబద్ధీకరణ విషయమై సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు లతో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరిపిన చర్చల అనంతరం యాజమాన్యం ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు క్రమబద్ధీకరణ ప్రతిపాదనలు పంపించాల్సిందిగా జనరల్ మేనేజర్ (పర్సనల్) , ఐ ఆర్ %డ% పి ఎం బుధవారం అన్ని ఏరియాలకు ఒక సర్క్యులర్ జారీ చేశారు.

**ఏరియాల వారీగా**

రామగుండం-2 ఏరియాలో 303 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమబద్ధీకరించటం జరుగుతుంది. అలాగే భూపాలపల్లి ఏరియాలో 250 మందికి, శ్రీరాంపూర్ ఏరియాలో 241 మందికి, రామగుండం-3 %డ% అడ్రియాల ఏరియాలలో 167 మందికి, రామగుండం-1 లో 156 మందికి, మందమర్రిలో 64 మందికి, కార్పోరేట్ లో 21 మందికి, కొత్తగూడెం ఏరియాలో 20 మందికి, మణుగూరు ఏరియాలో 19 మందికి, బెల్లంపల్లి ఏరియాలో 11 మందికి, ఇల్లందు ఏరియాలో ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరించే ఉత్తర్వులు జరీ చేయనున్నట్లు తెలిపారు. వారి వారి మదర్ మైన్( వాళ్ళ ఆఫీస్ కి ) వాళ్ళ ఆఫీస్ కి వస్తుంది..



# హత్య కేసును ఛేదించిన కొత్తగూడెం 3టౌన్ పోలీసులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్ .ది:22-09-2025 తేదీన రాత్రి 9 గంటల సమయంలో గణేష్ బస్తి ఏరియాలో జరిగిన దారుణ హత్యకు కారకులైన ఇద్దరు నిందితులను కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు.కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ వివరాలను వెల్లడించారు.22-09-2025 రోజు రాత్రి 9 గంటల సమయంలో గుబ్బల రాంమోహన్ రావు, 58 సం తన యొక్క ఇంటి నందు భోజనం చేయుచుండగా,ఇద్దరు వ్యక్తులు మారణాయుధాలతో ఇంటిలోకి ప్రవేశించి రాంమోహన్ రావు ని చేతులతో కొట్టుచుండగా భయంతో అతను ఇంటిలో నుండి బయటకు ఎవరైనా కాపాడుతారనే ఉద్దేశంతో బయటకు వచ్చినాడు.కానీ అతడిని ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో వారి వెంట తెచ్చుకున్న పొడవైన పిడి గల ఒక సుత్తితో అతని తల పైన కొట్టగా అక్కడికక్కడే చనిపోయినాడు.

**పట్టుబడిన నిందితుల వివరాలు**

ఏ. వన్. మహమ్మద్ షాకిర్. ఎ.టు. వాసంపల్లి వంశీ
హత్యకు గల కారణాలు
మృతుడు వృత్తి రీత్యా రిటైర్డ్ %బాజజూ% ఉద్యోగి అతనికి 2019 లో రామవరంకి చెందిన చలపతితో స్నేహం ఏర్పడినది.ఆ స్నేహం కారణంగా మృతుడు తరుచూ చలపతి ఇంటికి వెళ్ళేవాడు.ఆ క్రమంలో మృతుడికి చలపతి భార్య సత్యవతి మీద కన్నుపడి బలవంతంగా లొంగదీసుకొని అక్రమ సంభందం పెట్టుకోవడంతో,అదే సమయంలో ఆమెకు %ూా%1 అయిన మొహమ్మద్ షాహిర్ తో అక్రమ సంబందం ఏర్పడి ఆమె తన భాధను చెప్పగా %ూా%-1 తన చిన్ననాటి స్నేహితుడయిన %ూా%2 వాసంపల్లి వంశీతో చెప్పి ,ఇద్దరు కలిసి ఒక పథకం ప్రకారం మృతుని ఇంటికి వెళ్ళి అతి కిరాతకంగా తలపై సుత్తితో కొట్టి చంపినారు.




## ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశం కార్యక్రమంలో రాష్ట్ర గృహ,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..





ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశం మరియు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పేదలకు సన్నబియ్యం ఇస్తుంది.ప్రభుత్వం ప్రతి నియోజకవర్గనికి మూడువేల ఐదు వందల ఇళ్ళు ఇస్తుందని ఆయన తెలిపారు.అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా కొనసాగిస్తున్న ప్రభుత్వం కి మనందరం అండగా ఉండాలని ఆయన చెప్పారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని అప్పుడే శ్రీనివాస రెడ్డి మరింత పని చేస్తారని ఆయన తెలిపారు.అందరు కలిసికట్టుగా ఉండి పని చేయాలని ఆయన అన్నారు..

## శ్రీకాళహస్తి దేవస్థానం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు, సారె సమర్పణ



ఇంద్రకీలాద్రి,ఎల్లో సింగం

అన్నపూర్ణ దేవిగా దర్శనమిస్తున్న దుర్గా అమ్మవారికి శ్రీకాళహస్తి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలను, సారెను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ కుమార్ రెడ్డి, శ్రీకాళహస్తి దేవస్థాన ఈవో టి. బాపిరెడ్డి సమర్పించారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర ఆలయం నుంచి అమ్మవారికి పట్టు వస్త్రాలు, సారె సమర్పించడం ఆనవాయితీ అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ కుమార్ రెడ్డి తెలిపారు. వేద పండితులు, మహిళలతో కలిసి పట్టు వస్త్రాలు, సారె సమర్పించడం ఆనందంగా ఉందని చెప్పారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండి, అభివృద్ధి పథంలో సాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా విఐపి లు నిర్దేశిత సమయంలోనే దర్శనం చేసుకోవాలని సూచించారు.

## అక్షరాస్యత మానవుని హక్కు....

### రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు






బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

అక్షరాస్యత అనేది ప్రపంచంలో ఉన్న ప్రతి మానవుని హక్కు అని రోటరీ జిల్లా చైర్ జె సి రాజు విద్యార్థులకు సూచిం చారు.రోటరీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బేసిక్ ఎడ్యుకేషన్ మరియు అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక శ్రీ సాయి డిగ్రీ కాలేజీ లో విద్యా .. అక్షరాస్యత ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ కార్యదర్శి కె వి శివ కాంత్ ఆధ్వర్యంలో కాలేజ్ డైరెక్టర్ చుక్క రమణ అధ్యక్షతన నిర్వహించా రు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు పాల్గొ న్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ ప్రతి వారు ప్రత్యేకించి ప్రతి మహిళ విద్యావంతురాలై ఉండాలని అన్నారు. గ్రాడ్యుయేట్ అయిన ఒక మహిళ ఐదుగురు పురుష గ్రాడ్యుయే ట్లతో సమానమని అన్నారు.చదువు కున్న మహిళ గృహం ఒక ఆదర్శవంత మైన విశ్వ విద్యాలయమని తెలిపారు, అలాగే వ్యక్తిని, కుటుంబాన్ని, సమాజా న్ని మార్చగలిగే శక్తి విద్యకు మాత్రమే ఉంటుందన్నారు. విద్య మనసుకు పదు నుపెట్టి ఆలోచించగల శక్తిని ఇస్తుందని చెప్పారు.అనంతరం డాక్టర్ సజ్జ అప్పల రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ రోట రీ సంస్థ చేస్తున్న విద్యా కార్యక్రమాలను వయోజన విద్య ప్రాముఖ్యతను వివరిం చారు.అనంతరం విద్యార్థులు విద్యా ప్రా ముఖ్యతను గురించి తెలియజేశారు. ప్రతిభ కనపరచిన విద్యార్థినులకు బ హుమతులను కాలేజ్ డైరెక్టర్ చుక్క రమణ చైర్మన్ జె సిరాజు చేతుల మీదు గా అందజేశారు.ఈ కార్యక్రమంలో రోట రీ సభ్యులు, కళాశాల సిబ్బంది, విద్యా ర్థులు పాల్గొన్నారు...

# విద్యార్థులు మై భారత్ వాలంటీర్ గా సేవలు అందించాలి

## డిప్యూటీ డి. ఎమ్. హెచ్. ఓ. డాక్టర్ రమేష్ బాబు

వాయల్పాడు ఎల్లో సింగం

టి. బి. వ్యాధి లేని సమాజ స్థాపన కోసం విద్యార్థులు మై భారత్ వాలంటీర్ గా సేవలు అందించాలని అని డిప్యూటీ డి. ఎమ్. హెచ్. ఓ.డాక్టర్ రమేష్ బాబు అన్నారు. స్వస్థ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం లో భాగంగా వాయల్పాడు లోని జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ ఉమా అమరేశ్వరి అధ్యక్షతన విద్యార్థులకు టి. బి వ్యాధి (క్షయ)లేని సమాజం నిర్మాణం కొరకు విద్యార్థులు మై భారత్ వాలంటీర్ గా చేరి టి. బి. పై యుద్ధం చేయడానికి ఎలా సన్నద్ధం కావాలనే అంశం పై అవగాహన కల్పించారు.ఈసంద ర్భముగా డిప్యూటీ డి. ఎమ్. హెచ్. ఓ డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుచు మై భారత్ వాలంటీర్ పోర్టల్ లో ఎన్. ఎస్. ఎస్ (జాతీయ సేవా పథకం)వాలంటీర్ లు అందరు నమోదు చేసుకొని నవ భారత నిర్మాణం, నైపుణ్య అభివృద్ధి, శిక్షణ, కౌన్సిలింగ్, మానసిక పరిపక్వత, మనోధైర్యం నింపడానికి ఉండాల్సిన లౌక్యం వంటి వాటిపై ఆన్లైన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. టి. బి. రోగుల పట్ల వివక్షత చూపడం, వారిలో మానసిక ధైర్యం నింపడం, టి. బి. ని జయించిన వారిని రోల్ మోడల్ గా చూపడం, టి. బి. రోగులకు పౌష్టికాహార మద్దత్తు ఇవ్వడానికి యువత ను, సమాజాన్ని చైతన్య పరచడం, టి. బి. రోగుల పట్ల ఉన్న సామాజిక కలంకాన్ని లేకుండా చేయడం, టి. బి. వ్యాధి పరీక్షలు కు సిగ్గు లేకుండా ముందుకు రావడం, టి. బి. రోగులు క్రమం తప్పకుండ మందులు తింటూ, పరీక్షలు కు రావడం, టి. బి. పరీక్షలు కు అర్హత కలిగిన వారందరినీ ప్రోత్సహించి టి. బి. పరీక్షలు చేయించి వ్యాధి నిర్ధారణ తరువాత చికిత్స లో పెట్టడం, ఫాలో అప్ లు చేయడం, ఆర్థిక చేయూత ఇవ్వడం తద్వారా టి. బి. లేని సమాజం నిర్మాణం లో మై భారత్ వాలంటీర్ పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు టి. బి. వ్యాధి ఒక బాక్టీరియా ద్వారా వస్తుందని తెలిపిన వారు రాబర్ట్ కాక్ అనీ,రెండు వారాలకు పైబడి దగ్గు, రోజు రాత్రి పూట జ్వరం రావడం, ఛాతి లో నొప్పి, గస, ఆయాసం, నీరసం, బరువు తగ్గడం, ఆకలి లేక పోవడం, గళ్ళ పడుతది, రక్తం చక్కలు గళ్ళ లో కనిపించడం వంటి లక్షణాలు ఉంటే టి. బి. వ్యాధి అని అనుమానించి ఆశాకార్యకర్త ను సంప్రదించి ప్రభుత్వ అస్పత్రి లో గళ్ళ పరీక్షలు చేయించాలన్నారు. టి. బి. వ్యాధి ఒకరి నుండి మరొకరికి నోటి తుంపరలు ద్వారా వ్యాపిస్తుందని, ఈ నోటి తుంపరలు గాలి లో చేరి అందులోని బాక్టీరియా లను ఆరోగ్య వంతులైన మనలాంటి వారు పీల్చడం వల్ల మనకు కూడ టి. బి. వస్తుంది అన్నారు. గళ్ళ పరీక్ష లో ఒకవేళ వ్యాధి ఉందని నిర్ధారణ ఐతే ఆరు నెలలు మందులు డాట్స్ గళ్ళ పరీక్ష లో ఒకవేళ వ్యాధి ఉందని నిర్ధారణ ఐతే ఆరు నెలలు మందులు డాట్స్ఆధ్వర్యంలో తినాలి. చికిత్స కాలం లో రోగికి ప్రధానమంత్రి పోషణ అభియాన్ పథకం కింద రూ వేయి రూపాయలు వారి ఖాతా లో జమ చేయడం జరుగుతుంది మంచి



పౌష్టికాహారం తీసుకోవడానికి అని తెలిపారు. విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకుని వ్యాధినిరోధక శక్తి ని పెంచుకుంటే టి. బి. వచ్చే అవకాశం చాలా తక్కువ అన్నారు..అనంతరం విద్యార్థులు బర్త్ డే, ఫ్రెండ్ షిప్ డే వంటి సరదా వినోదాలకు డబ్బులు వృధా చేయకుండా ఒక టి. బి రోగికి పౌష్టికాహార సపోర్ట్ ఇస్తే బాగుంటుందని తద్వారా రోగి లో ఇమ్యూనిటీ పెరిగి త్వరగా కోలు కుంటారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు విద్యార్థులు మద్దతుగా నిలవాలని పిలుపు నిచ్చారు.అనంతరం టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి విద్యార్థులను నిశ్చాయ్ మిత్రలుగా రిజిస్ట్రేషన్ చేయించారు. విద్యార్థులు ను మై భారత్ వాలంటీర్ గా పోర్టల్ లో లాగిన్ చేయించారు. అనంతరం టి. బి. ముక్తి భారత్ ప్రతిజ్ఞ చేయించి కర పత్రాలు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ఉమా అమరేశ్వరి, అధ్యాపక బృందము,టి.బి. ల్యాబ్ పర్యవేక్షకులు భూపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డలకు అన్నీ కష్టాలే

## పిఓ సార్ జరా ఇటు చూడండి

- అధికారులు వరమిచ్చిన అడ్డుకుం టున్న ఫారెస్ట్ కిందిస్థాయి సిబ్బంది
- పట్టించుకోని అధికారయంత్రాంగం
- సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎల్లో సింగం

మణుగూరు, టౌన్. అడవి బిడ్డలను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకొస్తామని చెబుతున్న ప్రజాప్రతినిధుల మాటలు నీటిమూటలవుతున్నాయని, అనాధిగా అడవినే నమ్ము కొనిజీ విస్తున్న అడవి బిడ్డలకు అడుగడుగున కష్టాలే ఎదురవుతున్నాయని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి ఆరోపించారు. బుధవారం ఆయన కరకగూడెం మండలం కన్నాయిగూడెం పంచాయతీలోని ఆదివాసీ గ్రామం అంగూరిగూడెం గ్రామాన్ని సందర్శించి గ్రామస్తుల ఇబ్బందులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ..గిరిజన ప్రజలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ఐటీడీఏ సంస్థను .గిరిజన ప్రజలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ఐటీడీఏ సంస్థను ఏర్పాటు చేసినా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమో, పాలకుల అలసత్వమో కానీ వారి బతుకులు మాత్రం మారడం లేదన్నారు. పేరుకే అడవి బిడ్డలుగా పిలువబడే వారి కి అటవీశాఖ అధికారుల నుంచి అడుగడుగున అడ్డంకులే ఎదురవుతున్నాయని, దశాబ్దాలుగా గ్రామానికి విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో చీకట్లో మగ్గుతున్నారని, ఆవేదన వ్య క్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నప్పటికీ నేటికీ గిరిజన గ్రామాలకు కరెంటు లేకపోవడం దారుణమన్నారు. విద్యుత్ సౌకర్యం లేక పోవడం వల్ల రాత్రి వేళల్లో పాములు, అడవి జంతువులతో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు, సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోతోందన్నారు. కొందరు అధికారులు స్పందించి, గ్రామానికి వెలుగులు నింపేందుకు విద్యుత్ స్తంభాలు, పరికరాలను గ్రామానికి చేర్చిన కొందరు కిందిస్థాయి ఫారెస్ట్ సిబ్బంది కుటీల యత్నంతో వివక్షచూపుతూ గ్రామానికి విద్యుత్ సౌకర్యం లేకుండా చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ఐడిడిఏ పివో, సమస్యను పట్టించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని, లేని పక్షంలో కలెక్టర్‌ను నేరుగా కలిసి సమస్యను విన్నవిస్తామని, అవసరమైతే ప్రజా ఆందోళనకు సిద్ధ మని హెచ్చరించారు. పోరాటాన్ని ఎట్టి పరిస్థితిలోనూ ఆపేది లేదని తెలిపారు. అతి త్వరలోనే గ్రామానికి రోడ్డు కరెంటు, నీళ్ల సౌకర్యం కల్పిస్తానని కర్నె రవి గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

# ఏకపక్ష నిర్ణయాలతో మండల కమిటీ

- ఇచ్చిన కమిటీ ఒకటి వచ్చిన లిస్టు ఇంకొకటి
- కమిటీలో వైఎస్ఆర్ నాయకులకు ప్రాధాన్యత
- ఎమ్మెల్యేకు తెలిసి జరిగిందా? తెలియక జరిగిందా? అనేది తెలియాలి.

దేవిపట్నం సెప్టెంబర్ 24(ఎల్లో సింగం ప్రతినిధి):

రంపచోడవరం నియోజవర్గంలో 11 మండలాల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులకు ఎన్నికలు నిర్వహించి సుమారు రెండు నెలలు కావస్తోంది. అయితే అధికారికంగా పార్టీ అధ్యక్షులను ప్రకటించకపోవడం గమనార్హం... అయితే కొన్నిచోట్ల అనగా దేవీపట్నం, చింతూరు తదితర మండలాల్లో సుమారు రెండు నెలల సుదీర్ఘకాలం వ్యవధి తరువాత సెప్టెంబర్ 23 అనగా నిన్న సెంట్రల్ పార్టీ ఆఫీస్ నుండి కార్యకర్తలకు నాయకులకు మెసేజ్లు రావడం జరిగింది అందులో మండల కమిటీని నిర్ధారిస్తూ వచ్చిన పేర్లలో పెట్టిన లిస్టు ఒకటి వచ్చిన పేర్లు ఇంకొకటి అవడంతో మండల సీనియర్ నాయకులు కంగుతిన్నారు.. అయితే ఇందులో వైయస్సార్ నాయకుని పేరు ఉండడంతో మరింత షాక్ కి గురయ్యారు.. మండల సీనియర్ నాయకులు ఇచ్చిన లిస్టు మార్చి వేరొక పేర్లను నాయకులకు తెలియకుండా చేర్చడంపై పలువురు సీనియర్ నాయకులు మండిపడ్డారు. ఇలాగే ఏకపక్షంగా కమిటీలను మండల సీనియర్ నాయకులు ఇచ్చిన లిస్టు మార్చి వేరొక పేర్లను నాయకులకు తెలియకుండా చేర్చడంపై పలువురు సీనియర్ నాయకులు మండిపడ్డారు. ఇలాగే ఏకపక్షంగా కమిటీలను నిర్ణయిస్తే రేపటి సంస్థాగత ఎన్నికల్లో దెబ్బ తినే అవకాశం ఎక్కువగా ఉందని సీనియర్ నాయకులు హెచ్చరించారు. వెంటనే లిస్టు ని మార్చి పాత పేర్లను యధావిధిగా కొనసాగించాలని లేకుంటే రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ నీ కలవడానికి సిద్ధమవుతామని తెలియజేశారు.

# 28 నుంచి సరస్ ఎగ్జిబిషన్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## డ్వాక్రా బజార్ పోస్టర్ ఆవిష్కరణ

విజయనగరం, సెప్టెంబరు 24

విజయనగరం ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 28 నుంచి పట్టణంలో అఖిలభారత డ్వాక్రా బజార్ ను (సరస్ ఫెయిర్-2025) ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటించారు. స్థానికంగా పెద్ద చెరువు గట్టు ఎదురుగా ఉన్న మాన్సాస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసే ఈ ప్రదర్శన 28 నుంచి అక్టోబరు 8వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ సరస్‌కు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం సాయంత్రం కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డితో కలిసి మంత్రి ఆవిష్కరించారు.స్థానికంగా పెద్ద చెరువు గట్టు ఎదురుగా ఉన్న మాన్సాస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసే ఈ ప్రదర్శన 28 నుంచి అక్టోబరు 8వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ సరస్‌కు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం సాయంత్రం కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డితో కలిసి మంత్రి ఆవిష్కరించారు.ఈ డ్వాక్రా బజార్‌లో స్వయం సహాయక సంఘాలు, గ్రామీణ కళాకారులు తయారు చేసిన చేనేత హస్త కళలు, చేనేత ఉత్పత్తులు, గృహ అలంకరణలు, ఆహార ఉత్పత్తుల ప్రదర్శనతోపాటుఅమ్మకాలుజరుగుతాయని , ఈఅవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాలనుంచి సైతం పేరుపొందిన సంఘాలు, సంస్థలు హాజరై, తాము తయారు చేసిన వస్తువులను, హస్త కళలను ప్రదర్శనకు ఉంచుతాయని తెలిపారు. సరస్ ప్రాంగణంలో ప్రతీరోజూ సంగీత నృత్య ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేశామని, ఈ ప్రదర్శనను ప్రజలు ఉచితంగా సందర్శించవచ్చునని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి శ్రీనివాసరావు, ఎపిడి సావిత్రి పాల్గొన్నారు.



# పెద్ద-శేష వాహనంపై పరమపద వైకుంఠనాథుడు అలంకారంలో

## శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప కటాక్షం

**తిరుమల, సెప్టెంబరు 24 ఎల్లో సింగం**
శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజైన బుధవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారు ఏడుతలల స్వర్ణశేష వాహనంపై(పెద్ద శేషవాహనం) పరమపద వైకుంఠనాథుడుఅలంకారంలో8 తిరుమాడ వీధులలో భక్తులను కటాక్షించారు. ఆదిశేషుడు తనపడగ నీడలో స్వామివారిని సేవిస్తూపాన్పుగాదాస్యభక్తిని చాటుతున్నాడు. ఆదిశేషుడు శ్రీహరికి మిక్కిలి సన్నిహితుడు. రామావతారంలో లక్ష్మణుడుగా, ద్వాపరంలో బలరాముడుగా రామావతారంలో లక్ష్మణుడుగా, ద్వాపరంలో బలరాముడుగా శ్రీమన్నారాయణుడికి మిక్కిలి సన్నిహితంగా ఉన్నవాడు శేషుడు. ఈయన శ్రీభూదేవి





సహితుడైన శ్రీవేంకటేశ్వరుని వహిస్తూ తొలిరోజు భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనాలపై స్వామివారు కనువిందుచేయనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు న్యాయస్థానం చొరవ తో

## జిందాల్ నిర్వాసితుల బహిరంగ నిరసన కు అనుమతి

- **మూలబొడ్డవర రైతు సేవా కేంద్రం వద్ద నిరసన తెలిపిన నిర్వాసితులు**
- **శాసన మండలి లో తమ సమస్యలు లేవనెత్తిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ప్రత్యేక ధన్యవాదాలు**

**శృంగవరపుకోట, సెప్టెంబర్ 24**
గత 95 రోజులు గా నిర్వాసితులు నిరసన తెలియజేస్తున్న విషయం తెలిసినదే,అయితే పోలీసులు బహిరంగ నిరసన కు అనుమతులు ఇవ్వకపోవడం తో గత మూడు నెలలు గా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ రఘు రాజు ఇంటి వద్దనే నిరసన తెలియజేస్తున్నారు. పోలీసులు పలుమార్లు తమ దరఖాస్తు ల ను తిరస్కరించడం తో న్యాయస్థానం ను ఆశ్రయించి నిరసన కు అనుమతులు తెచ్చుకున్నమన్నారు.,తమ నిరసన కి అనుమతులు ఇస్తున్నట్లు నటిస్తూ, బాహ్య ప్రపంచానికి తెలియకూడదని, మోసపూరిత ఆలోచన తో, ప్రధాన రహదారి కి , జనావాసాలాకి దూరంగా ఉన్న మూలబొడ్డవర రైతు సేవా కేంద్రం వద్ద నిరసన చేసుకోవడానికి అనుమతి ఇచ్చారన్నారు. జిందాల్ అల్యూమినియం సంస్థ తమ భూములను లాక్కొని,హామీలు ఇచ్చి,18 సంవత్సరాలు అయినా కంపెనీ కట్టకుండా,హామీ లు నెరవేర్చకుండా మోసం చేసింది అని అన్నారు. ఈ రోజు కి కూడా కనీస వేతనాలు తీసుకుంటున్న వారు ఉన్నారు అని అన్నారు,వారికి ఉద్యోగ భద్రత ఎక్కడ అని ప్రశ్నించారు. ఇల్లు కోల్పోయిన వారికి కనీస వేతనాలు ఎక్కడ అని అడిగారు. తమకు అన్యాయం చేసిన జిందాల్ మీద ఎటువంటి చర్యలు తీసుకోకుండా, రైతులు జిందాల్ యాజమాన్యం మీద చీటింగ్ కేసులు పెడుతున్నా స్పందించకపోవడం శోచనీయం అని అన్నారు. తమను,తమకు అండగా నిలబడుతున్న నాయకులను పోలీసులు భయభ్రాంతులకు గురి చేస్తూ ,భయపెడుతూ నిరసన ఆపడానికి ప్రయత్నాలు చేస్తున్నారు, ఇది అన్యాయం అని అన్నారు. తమ అధీనంలో లో ఉంటూ తాము సాగు చేసుకుంటున్న భూములు తమకి తిరిగి అధికార పూర్వకంగా బదిలీ చేయాలి అని డిమాండ్ చేసారు. ఇవి తమ తాత తండ్రుల నుండి సాగు చేసుకుంటున్న భూములు అంటూ, మీరు ఈ రోజు దౌర్జన్యం గా లాక్కోవడానికి ప్రయత్నిస్తే మేము సహించము అని అన్నారు. చావనైనా చస్తాం కానీ ఈ భూములు వదలము అని జిందాల్ నిర్వాసితులు స్పష్టం చేసారు. ప్రభుత్వాలు %మీావీజు% పార్క్ పెడతామంటే భూములు ఇవ్వడానికి సిద్ధం అని, ప్రభుత్వము అయితే జవాబుదారి తనంగా ఉంటుంది అని అన్నారు. ప్రభుత్వం %మీావీజు% పార్క్ పెడతామంటే తమకు అభ్యంతరము లేదు అని అన్నారు. తమ కు న్యాయం




జరిగే వరకూ తమ శాంతియుత నిరసన కి అనుమతులు ఇవ్వాలి అని డిమాండ్ చేసారు. ఈ విషయం పై న్యాయస్థానం ను సంప్రదిస్తాము అని తెలిపారు. ఈ సందర్భంగా చల్లా జగన్ మాట్లాడుతూ ఇది జన సంచారం పూర్తి గా లేని ప్రదేశం అని, తమ సమస్యలు బాహ్య ప్రపంచానికి తెలియనివ్వకుండా చేసే కుట్ర గా ఆరోపించారు. దేశ రాజధాని ఢిల్లీ లో ప్రఖ్యాత జంతర్ మంతర్ వద్ద నిరసన కు తో అనుమతులు చాలా సులభంగా లభించాయి కానీ ఇక్కడ నెలల తరబడి దరఖాస్తులు సమర్పించి, న్యాయస్థానం చొరవ తీసుకుంటేనే గానీ అనుమతులు లభించలేదు అని అన్నారు. ప్రభుత్వం తక్షణమే కలుగజేసుకుని చర్యలు తీసుకోవాలి అని అన్నారు . ఈ సందర్భంగా జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో తమ సమస్యల గురించి ప్రస్తావించి, తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్సీ శ్రీ ఇందుకూరి రఘురాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.

# తొమ్మిదవ జాతీయ స్థాయి పికిల్ బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు జమ్మూకు పయనం

మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు ఆంధ్రా జట్టుకు నాయకత్వం వహిస్తున్నారు. గత నెల విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో సుజయ్ కృష్ణ రంగారావు పురుషుల విభాగంలోను అటు 50o డబుల్స్ లో విజేతగా నిలిచి, జాతీయ స్థాయికి అర్హత సాధించారు. ఆయనతో పాటు బొబ్బిలికి చెందిన బదరి రావు 50o సింగిల్స్ మరియు డబుల్స్ విభాగాల్లో జమ్ము జాతీయ స్థాయి పోటీకి అర్హత సాధించారు. వీరిద్దరూ కలసి జమ్మూలో 50o డబుల్స్ విభాగంలో తలపడనున్నారు. వీరితోపాటు రాజాం నుండి కృష్ణం రాజు, అరుణ్ జంట 50o డబుల్స్ విభాగంలో పోటీపడనుండగా, విజయవాడకు చెందిన శ్రీధర్ 35o సింగిల్స్ విభాగంలో జాతీయ వేదికపై సత్తా చాటేందుకు సంసిద్ధమయ్యారు. జమ్ము జాతీయ స్థాయి పోటీకి అర్హత సాధించారు. వీరిద్దరూ కలసి జమ్మూలో 50o డబుల్స్ విభాగంలో తలపడనున్నారు. వీరితోపాటు రాజాం నుండి కృష్ణం రాజు, అరుణ్ జంట 50o డబుల్స్ విభాగంలో పోటీపడనుండగా, విజయవాడకు చెందిన శ్రీధర్ 35o సింగిల్స్ విభాగంలో జాతీయ వేదికపై సత్తా చాటేందుకు సంసిద్ధమయ్యారు. ఆంధ్రప్రదేశ్ పికిల్ బాల్ జట్టు ప్రతినిధులు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పాల్గొంటున్న క్రీడాకారులతో తలపడనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడాశాఖ, వివిధ క్రీడా సంఘాలు, అభిమానులు ఆంధ్ర జట్టుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ జట్టు, అక్కడి నుంచి జమ్మూకు పయనమైంది.



YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in